వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
మంగళవారం 23 ఏప్రిల్ 2024
సంపుటి.01 సంచిక.277



ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు కోర్టులో చుక్కెదురైంది.

2 లో



## కవిత బెయిల్‌పై తీర్పు రిజర్వ్

ఇరుపక్షాలు బలంగా వాదనలు

బెయిల్ ఇవ్వొద్దని సిబిఐ వాదన

2 లో



## 24న ఇంటర్ ఫలితాల వెల్లడి

ప్రకటన విడుదల చేసిన విద్యాశాఖ

2 లో



## రెండ్రోజులపాటు తేలికపాటి వర్షాలు

కొనసాగుతున్న ఉపరితల ద్రోణి

2 లో

# ఆదిలాబాద్, నిజామాబాద్ పరిశ్రమలను పునరుద్ధరిస్తాం

చక్కెర కర్మాగారాలను తెరిపించి రైతులను ఆదుకుంటాం

బిజెపి ప్రకటించిన పసుపుబోర్డుపై స్పష్టత కరవు

దేవుడిపేరుతో మోసం చేస్తున్న బిజెపి

ఎన్నికల జనజాతర సభల్లో సిఎం రేవంత్ రెడ్డి

2 లో

"నిజామాబాద్ అంటే నాకు ప్రత్యేక అభిమానం. అధికారంలోకి రాగానే చక్కెర పరిశ్రమలు పునరుద్ధరణ గురించి ఆలోచించాం. ఇందుకోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. కవిత ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులను పట్టించుకోలేదు. పసుపు బోర్డు ఏర్పాటుపై బాండు రాసి ఇచ్చి భాజపా ఎంపీ అర్వింద్ మోసం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి తప్పక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. చక్కెర పరిశ్రమ, పసుపు బోర్డులను జీవన్‌రెడ్డి సాధిస్తారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. కానీ, మోదీ దేవుడిని, భక్తిని ఓట్లుగా మార్చుకుంటున్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న దేశాన్ని కాపాడాలంటే మళ్లీ కాంగ్రెస్ గెలవాలి"



సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'జనజాతర' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పసుపు బోర్డు ఏర్పాటుపై మోదీ ఇచ్చిన ప్రకటనలో ఎక్కడా నిజామాబాద్ పేరు లేదన్నారు. నిజామాబాద్‌లోనే బోర్డు ఏర్పాటు అని స్పష్టంగా చెప్పకుండా నోట్ విడుదల చేశారని విమర్శించారు. ఎన్నికలు అయ్యాక బోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదన్నారు.

## ప్రధాని మోడీ అపాయింట్ మెంట్ కోరిన ఖర్గే

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తమ పార్టీ మేనిఫెస్టోకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీ అపాయింట్‌మెంట్ కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం వెల్లడించారు. పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకటనలపై ప్రధాని మోడీతో ఖర్గే మాట్లాడతారని వేణుగోపాల్ చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ తన మేనిఫెస్టోను ఈ నెల ఐదవ తేదీన విడుదల చేసింది. కాంగ్రెస్ తన మేనిఫెస్టోకు 'న్యాయ పాత్ర' అని పేరు పెట్టింది. పార్టీ తన మేనిఫెస్టోలో మహిళలు, రైతులు, నిరుద్యోగులు, యువతకు అండగా నిలిచింది. అయితే కాంగ్రెస్ మేనిఫెస్టోపై ప్రధాని మోడీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పూర్తిగా ముస్లిం లీగ్ ముద్ర ఉందని, ముస్లిం లీగ్ మ్యానిఫెస్టోలో ఏ భాగం మిగిలిపోయినా వామపక్షాలు పూర్తిగా ఆధిపత్యం చెలాయించాయని ప్రధాని మోడీ అన్నారు. కాంగ్రెస్



బుజ్జగింపుల ఊబిలో ఎంతగానో మునిగిపోయిందని, దాని నుంచి బయటపడలేమని ప్రధాని అన్నారు. ఆయన రూపొందించిన మేనిఫెస్టో కాంగ్రెస్ మేనిఫెస్టో కాకుండా ముస్లిం లీగ్ మేనిఫెస్టోలా కనిపిస్తోంది. రాజస్థాన్‌లోని బన్‌స్వారాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో అర్బన్ నక్సలిజం భావజాలం ఇంకా సజీవంగా ఉందని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడితే చొరబాటుదారులకు తల్లులు, సోదరీమణుల ఆభరణాలు, వ్యక్తిగత ఆస్తులను కూడా పంచుతామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. ప్రధాని మోడీ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. ప్రజల ఆస్తులు పంచుతామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఎక్కడ రాసి ఉందని పార్టీ అధికార ప్రతినిధి సుప్రియ శ్రీనెట్ అన్నారు. ప్రధాని మోడీ ప్రజలను తప్పుడు, అనవసరమైన అంశాల్లో చిక్కుల్లో పడేస్తున్నారు. ప్రధాని మోడీ ఈ ప్రకటనలకు సంబంధించి, ఖర్గే ప్రధానితో అపాయింట్‌మెంట్ కోరారు. ఈ సందర్భంగా ఖర్గే మేనిఫెస్టోలోని ప్రతి విషయాన్ని ప్రధాని మోడీకి వివరించనున్నారు.



2 లో

## మోడీకి ప్రత్యామ్నాయం

ఎవరి నోట విన్న ఒక్కటే మాట మోడీ మోడీ

బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

## పెరిగేది కొండంత...దిగేది గోరంత

స్వల్పంగా దిగివచ్చిన పిసిడి ధరలు

2 లో



## ఓరుగల్లు కోటపై పార్టీల దృష్టి



గెలుపు లక్ష్యంగా దూసుకుపోతున్న నేతలు

కడియం, ఆరూరిల ఓటమి ధ్యేయంగా బిఆర్ఎస్ ప్లాన్

నేడు పార్టీ కార్యకర్తలతో భేటీ కానున్న కెటిఆర్

2 లో

# మూడు స్థానాలపై

ఎటూ తేల్చని కాంగ్రెస్

శివుడి వద్దకు ఖమ్మం పంచాయితీ



**హైదరాబాద్:** తెలంగాణలో మూడు లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీలో సస్పెన్స్ కొనసాగుతోంది. హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ స్థానాలకు అభ్యర్థుల ఖరారుపైఇంకా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఇక సీట్ల పంచాయితీ కాస్తా హైకమాండ్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యింది. బెంగళూరు వేదికగా ఖమ్మం పాలిటిక్స్ నడుస్తున్నాయి. కాగా, ఖమ్మం పార్లమెంట్ స్థానం కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పట్టుబడుతున్నారు. ఆయన సోదరుడు ప్రసాద్ రెడ్డికే సీటు కావాలని పొంగులేటి హైకమాండ్‌పై ఒత్తిడి తెస్తున్నారు. మరోవైపు.. తన భార్య నందినికి సీట్లు ఇవ్వకపోతే రాయల నాగేశ్వర రావుకు ఖమ్మం టికెట్ ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. దీంతో, కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ వద్దకు ఖమ్మం సీటు పంచాయితీ వెళ్లింది. తాజాగా డీకే శివకుమార్.. పొంగులేటి, భట్టి విక్రమార్కను బెంగళూరుకు పిలిపించారు. ఈ సందర్భంగా ఖమ్మం సీటు విషయమై మంతనాలు జరుపుతున్నారు. దీంతో, ఈరోజు సాయంత్రంలోగా ఖమ్మం సీటుపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

అయితే, ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాయలను గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌గా నియమించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం వల్ల రాయల నాగేశ్వరరావు ఇంకా బాధ్యతలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన పేరును తెరపైకి తెచ్చినట్లు తెలిసింది. గతంలో రాయల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 25తో నామినేషన్ల దాఖలుకు గడువు ముగియనుంది. కాబట్టి ఈరోజు లేదా రేపు ఈ మూడు నియోజకవర్గాలకు హస్తం పార్టీ అభ్యర్థులను ప్రకటించవచ్చని నాయకులు భావిస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చే నెల 11 వరకు గడువు ఉంది. పోలింగ్ మే 13వ తేదీన జరుగనుంది. ఎన్నికల ఫలితాలు జూన్ నాలుగో తేదీన విడుదలవుతాయి.

# నాలుగున్నర నెలల్లో రాష్ట్రంలో అనేక కుంభకోణాలు జరుగుతున్నాయి

**బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి**

**హైదరాబాద్:** ఆగస్టు సంక్షోభం భయంతోనే కోమటిరెడ్డి సీఎం అని రేవంత్ చెప్తున్నారని, ఏ ఊరికి వెళ్లిన అక్కడి నేతకు నీవే నెక్స్ట్ సీఎం అని ఆయనతో చెప్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి వ్యాఖ్యానించారు. ఇవాళ ఆయన రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ.. కేసీఆర్ 20మంది టచ్ లో ఉన్నారనే మాటలు చూస్తే .. కేసిఆర్ తో కోమటిరెడ్డి వెంకటరెడ్డి టచ్ లో ఉన్నారేమో అని ఆయన అన్నారు. నాకు అయితే అదే అనుమానం ఉందని, సీఎం హామీలను ప్రజలు నమ్మట్లేదన్నారు ఏలేటి మహేశ్వర రెడ్డి. అందుకే దేవుళ్ళ మీద ఓట్లు వేస్తున్నారని, ప్రజలు నమ్మట్లేదని దేవుళ్ళ మీద ఒట్టు వేయడం బాధాకరమన్నారు ఏలేటి మహేశ్వర రెడ్డి. రుణమాఫీ ఒకే మిగిలిన హామీల మాటేమిటి? మిగతా హామీల కొరకు ఎంత మంది దేవుళ్ళ మీద ఒట్టు పెడతావు? అని ఆయన ప్రశ్నించారు. నాలుగున్నర నెలల్లో రాష్ట్రంలో అనేక కుంభకోణాలు జరుగుతున్నాయని, ఎన్నడు లేని విధంగా రైతులు గోస పడుతున్నారన్నారు. ఒక్క వైపు నీళ్లు లేక రైతులు బాధపడుతుంటే ఇంకో వైపు ధాన్యం కొనుగోలు చేయక రైతులు ఇబ్బంది పడుతున్నారని, అకాల వర్షాలతో ధాన్యం తడిచిందని, వీటిని ప్రభుత్వం కొనడం లేదన్నారు. పంటకు బోనస్ ఇవ్వట్లేదని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా..'పంటకు గిట్టుబాటు ధర, తడిసిన ధాన్యం కొనుగోలు లేదు , మీరు ప్రకటించిన బోనస్ లేదు. రైతులకు ఇచ్చిన హామీల సీఎం కు నేను లేఖ రాస్తున్న. వ్యవసాయ రంగానికి మీరిచ్చిన హామీల ప్రకారం లక్ష కోట్లు అవసరం. అంత బడ్జెట్ ఎక్కడి నుంచి జమ చేస్తారు? కళ్యాణ లక్ష్మి , తులం బంగారం వస్తదని ఆడపడుచుల పెళ్ళిలు పోస్ట్ పోన్ చేసుకున్నారు. విద్యార్థులకు స్కూటి లా మాటేమైంది?. మీరు ఇచ్చిన హామీల బాగోతం చిత్త బయట పెడతాం. ఇవన్నీ ఆగస్టు లోపల నెరవేరుస్తావా? లేదంటే రాజీనామా చేస్తావా?. రాజకీయం కోసం దేవుళ్ళ మీద ఒట్టు పెట్టీ దేవుళ్ళను వాడుకుంటున్నాడు. ఆగస్టు వరకు రేవంత్ ఉంటాడో లేదో తెలీదు. ఆ ఒట్టు గట్టు మీద అవుతాదేమో' అని ఏలేటి మహేశ్వర రెడ్డి వ్యాఖ్యానించారు.



